సిరిసిల్ల టౌన్: చీరెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గూడూరి ప్రవీణ్

గంభీరావుపేట: బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

రుద్రంగి: బతుకమ్మ చీరెలతో మహిళలు, సర్పంచ్, నాయకులు

ఆడబిడ్డలకు సర్కారు సారెలు

- గ్రామాల్లో పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు
- సంబురపడిన మహిళలు

సిరిసిల్ల టౌన్/సిరిసిల్ల రూరల్/గంభీరావుపేట/ఇల్లంతకుంట/ ఎల్లారెడ్డిపేట/రుద్రంగి, అక్టోబర్ 7: ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ కానుకగా ప్రభుత్వం చీరెలు అందజేసింది. ఈ క్రమంలో పలు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సర్కారు సారెలు అందించగా, మహిళలు సంబురపడ్డారు. ఈ క్రమంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో చైర్‌పర్సన్ జిందం కళ శనివారం మహిళలకు బతుకమ్మ చీరెలను కౌన్సిలర్లతో కలిసి పంపిణీ చేశారు. ఆడబిడ్డలకు సర్కారు కానుకగా ప్రభుత్వం చీరెలు పంపిణీ చేస్తున్నదని చైర్‌పర్సన్ తెలిపారు. అలాగే ఐదో వార్డులో టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు, నాయకులు, మెప్మా సిబ్బంది ఉన్నారు.

- తంగళ్లపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ అంకారపు అనిత, స్థానిక నేతలతో కలిసి ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మాణి మంజుల, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి ఆడబిడ్డలకు సర్కారు సారెలు పంపిణీ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సద్ద రోజా, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండి జగన్, నేతలు మోర నిర్మల, కోడం సంధ్యారాణి, ఆసాని లక్ష్మారెడ్డి, క్యారం జగత్‌కుమార్, రెడ్డి పరశురాములు, నేరెళ్ల అనిల్‌గౌడ్, నులుగోండ శ్రీనివాస్, వెంగళ రమేశ్, కందుకూరి రామాగౌడ్, ఎండీ హమీద్, అంకారపు లక్ష్మి, కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు, రాజీవ్‌నగర్, సినారె కళమందిరంలో మహిళలకు కౌన్సిలర్లు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు భూక్యా రెడ్యానాయక్, చెన్నమనేని కీర్తి, ఒగ్గు ఉమ, రాజేశం, కమలాకర్ రావు, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: చీరెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మానస, జడ్పీటీసీ మంజుల, ఏఎంసీ చైర్‌పర్సన్ సరస్వతి

- గంభీరావుపేట మండలం ముస్తఫానగర్‌లోని జీపీ ఆవరణలో ప్రజాప్రతినిధులు మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఇక్కడ ఉప సర్పంచ్ శివరాత్రి నర్సింహులు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అయిలేని నర్సింగరావు, వార్డు సభ్యులు రమేశ్, లక్ష్మి, భారతమ్మ, రేణుక, మాధురి, దేవేందర్, అంజయ్య, ఉన్నారు.

- ఎల్లారెడ్డిపేట మండలం బాకుర్‌పల్లిలో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. అలాగే గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు, స్పోర్ట్స్ కిట్లు అందించారు. ఇక్కడ సర్పంచ్ అజ్మీరా మంజుల, నాయకులు అందె సుభాష్, రాజునాయక్, నందరాజు, పుణ్యానాయక్, నరేశ్, మురలి, కిషన్ ఉన్నారు.

- ఇల్లంతకుంట మండలం వంతడుపుల, రహీంఖాన్‌పేట గ్రామాల్లో మహిళలకు వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్‌గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఇక్కడ సర్పంచులు కట్ట వెంకట్‌రెడ్డి, బిల్లవేని పరశురాం, ఉప సర్పంచ్ బత్తిని కావ్య, ఏఎంసీ డైరెక్టర్ బత్తిని మల్లయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ఏనుగుల పరశురాం, దురుముట్ల శ్రీనివాస్, యాదగిరి, జీపీ కార్యదర్శులు సంధ్య, అరుణ, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

- రుద్రంగి మండలం బడితండాలో ఉపసర్పంచ్ మాలోత్ కోటిబాయి, నాయకులతో కలిసి సర్పంచ్ గుగులోత్ మాలీబాయి బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు గుగులోత్ గజన్‌లాల్, మాలోత్ రాందాస్, కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: చీరెలను అందజేస్తున్న కౌన్సిలర్ రెడ్యానాయక్

సిరిసిల్ల టౌన్: చీరెలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కళ

ఇల్లంతకుంట: చీరెలు పంపిణీ చేస్తున్న వైస్‌ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్

స్వామివారికి ప్రత్యేక పూజలు

వేములవాడ టౌన్, అక్టోబర్ 6: పునర్వసు నక్షత్రం సందర్భంగా శనివారం రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం ప్రాతఃకాల పూజ అనంతరం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ అర్చకులు కేశన్నగారి కృపాల్, మామిడిపెల్లి శరత్, ఒజ్జల ఆదిత్య, పొరువెళ్ల శ్రీనాథ్, బుడెంగారి రాజు, తదితరులు ఉన్నారు.

గోశాల నుంచి ఆవులు అప్పగింత

వేములవాడ టౌన్, అక్టోబర్ 7: రాజన్న ఆలయ గోశాల నుంచి శనివారం ఎనిమిది ఆవులు, 2 కోడెలను జనగాం జిల్లా దేవరుప్పుల మండలం పద్మావతి తండాకు చెందిన పరమేశ్వరి గోశాల వేల్ఫేర్ సొసైటీకి గోసంరక్షశాల నిర్వాహకులకు అధికారులు శనివారం అప్పగించారు. ఇక్కడ ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, పర్యవేక్షకులు మూర్తి, శ్యామ్, శంకర్ తదితరులు ఉన్నారు.

యువకుడి బలవన్మరణం

చందుర్తి, అక్టోబర్7: మండల కేంద్రానికి చెందిన అసినిపర్తి దివాకర్ (35) కొంతకాలంగా అనారోగ్యంతోపాటు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు కిందపడి ఒకరి మృతి

కోనరావుపేట, అక్టోబర్ 7: హైదరాబాద్‌కు చెందిన కుమ్మగిరి శ్రీనివాస్(27) ధర్మారం గ్రామంలో పంప్‌హౌస్‌కు పెయింటింగ్ వేసేందుకు శనివారం వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారీ కిందపడడంతో గాయపడ్డాడు. స్థానికులు దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాజన్న సన్నిధిలో ప్రముఖులు

వేములవాడ టౌన్, అక్టోబర్ 7: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం కేరళ రాష్ట్ర ఏఐసీసీ సెక్రటరీ, ఎమ్మెల్యే విష్ణునాథ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా, పర్యవేక్షకుడు తిరుపతిరావు వారికి స్వామివారి ప్రసాదం అందించారు. ఇక్కడ కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

బాధిత కుటుంబానికి నగదు అందిస్తున్న ఒడ్డెర సంఘం నాయకులు

గంభీరావుపేట, అక్టోబర్ 7: రాజేశ్వర్‌నగర్‌లో శివరాత్రి శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి కుల సంఘం సభ్యులు చేయూతనందించారు. శనివారం కులసభ్యులు, గ్రామస్తులంతా కలిసి రూ.98, 700 అందించారు. వడ్డెర సంఘం జిల్లా నాయకుడు పిట్ల బాబు అధ్వర్యంలో జిల్లా కుల సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధుల నుంచి సేకరించిన నగదును శ్రీనివాస్ భార్య సంధ్య పేరిట బ్యాంక్‌లో డిపాజిట్ చేసి, సదరు బాండ్‌ను అందించారు.

రైతు సత్యంకు కలెక్టర్ అభినందన

రైతు సత్యంను అభినందిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

కలెక్టరేట్, అక్టోబర్ 7: డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తూ ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్న యువ రైతు కౌడగాని సత్యంను కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో అభినందించారు. బోయినపల్లి మండలం రత్నంపేటకు చెందిన యువ రైతు సత్యం కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌ను కలెక్టరేట్‌లో కలిసి తాను సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్లను బహూకరించారు. పంట సాగు, మార్కెటింగ్ గురించి రైతును కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. ప్రారంభం నుంచి పంట చేతికి వచ్చే వరకు ఎనిమిది ఎకరాలకు ₹70లక్షల వరకు ఖర్చు అయ్యిందని వివరించారు. సాగు చేసిన ఏడాదికి శాంపిల్ ఫ్రూట్ వచ్చిందని, హైదరాబాద్, కరీంనగర్ , జగిత్యాల, గోదావరిఖని పట్టణాల కు ఫ్రూట్స్‌ను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలోకు ₹100 నుంచి ₹170వరకు ధర ఉందన్నారు. మిగతా రైతులకు కూడా తన అనుభవాలు చెప్పి ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఇక్కడ జిలా ఉద్యానవనశాఖ అధికారి జ్యోతి, డీపీఆర్వో దశరథం ఉన్నారు.

ముగ్గురి బైండోవర్

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్7: అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న ముగ్గురిని బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం తహసీల్దార్ రామచంద్రం ఎదుట బొప్పాపూర్‌కు చెందిన దేవయ్య, నర్సయ్య, గొల్లపల్లికి చెందిన రాజును బైండోవర్ చేశామన్నారు.

కేకేను కలిసిన గడ్డం నర్సయ్య

కేశవరావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న గడ్డం నర్సయ్య

సిరిసిల్ల, అక్టోబర్ 7: రాజ్యసభ సభ్యుడు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ కే కేశవరావును ఆర్‌బీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం నర్సయ్య శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, పలు అంశాలపై చర్చించారు.

నేరాల అదుపునకు సీసీ కెమెరాలు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 7: నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని సీఐ శశిశధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనవారం రాజన్నపేటలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఇక్కడ సర్పంచ్ ముక్క శంకర్, ఎస్ఐ రమాకాంత్, ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు తదితరులు ఉన్నారు.

రాజన్నపేటలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ శశిధర్‌రెడ్డి